ప్రకాశం జిల్లా తేది:19.05.2024

**ఎలాంటి ప్రతికూల పరిస్థితులనైనా ఎదుర్కొనేలా పోలీస్ సిబ్బంది సంసిద్ధంగా ఉండాలి: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గారు**

సార్వత్రిక ఎన్నికలు -2024 కౌంటింగ్ నేపథ్యంలో జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా గొడవలు, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ఆదివారం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్ వద్ద పోలీస్ సిబ్బందితో "మాబ్ ఆపరేషన్"మాక్ డ్రిల్స్ నిర్వహించడం జరిగింది.

ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, హింసాత్మక చర్యలకు పాల్పడినా, ఎవరైనా అల్లర్లు చేస్తున్న సమయంలో క్రౌడ్ కంట్రోల్ చేయుటకు మొదటగా వార్నింగ్ ఇస్తామని, అది వినకపోతే  మెజిస్ట్రేట్ అనుమతితో టియర్ గ్యాస్ ప్రయోగిస్తామని, తర్వాత లాఠి చార్జ్ చేపడతామని, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ ప్రయోగించుట, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్, అప్పటికి పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేస్తామని ఎస్పీ గారు తెలిపారు.

జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరిమూకలను అణచి వేసేందుకు, అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా 10 ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా అన్ని సబ్ డివిజన్ల పరిధిలో ప్రత్యేక బలగాలను కూడా ఏర్పాటు చేస్తామని, పలు గ్రామాల్లో ఆర్మ్స్ తో ఒక మొబైల్ పార్టీ తిరుగుతుంటాయని ఎస్పీ గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ కిషోర్ బాబు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ అలీఖాన్,  ఆర్ఐలు, ఆర్.ఎస్.ఐ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

